నెరవేరిన చిరకాల స్వప్నం

- రైతు బజార్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు
- ఎమ్మెల్యే నాగిరెడ్డికి సత్కారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అగనంపూడి: అగనంపూడివాసుల చిరకాల స్వప్నం నెరవేరిందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. అగనంపూడిలో రైతు బజార్‌కు స్థలం కేటాయించడంలో కృషి చేసిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని అగనంపూడి ప్రజా సంఘాలు, పౌర సన్మానం చేశారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ) సారధ్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల నుంచి రైతు బజార్ కోసం స్థానికులు ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో జాతీయ రహదారిని ఆనుకొని 60 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం జరిగాయన్నారు. రైతు బజార్ ఏర్పాటుతో సుమారు 40వేల మంది అగనంపూడి, ఫార్మాసిటీ, దువ్వాడ నిర్వాసిత కాలనీల ప్రజలకు తాజా కూరగాయలు, సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయన్నారు. 79, 85 వార్డుల్లో విస్తరించి ఉన్న అగనంపూడిలో కైలాస భూముల్లో వసతులు, ఆధునికీకరణ, రహదారులు, డ్రైనేజీల నిర్మాణం, సామాజిక భవనాలు, శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. నిర్వాసితులు ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉండాలన్నారు. అగనంపూడి ఆస్పత్రి స్థాయి పెంపుదల కోసం రెండు దశాబ్దాలుగా స్థానికులు మొరపెట్టుకున్నా సాధ్యంకాలేదని, ఈ ప్రభుత్వం అధికారంలో చేపట్టిన వెంటనే నాడు నేడు కార్యక్రమంలో రూ.17 కోట్లతో స్థాయి పెంపు, ఉద్యోగులు, సౌకర్యాలు, అధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ), జేసీఎస్ మండల కో ఆర్డినేటర్ ఇల్లపు ప్రసాద్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బొడ్డ గోవింద్, 79వ వార్డు ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు, సీనియర్ నాయకులు నక్కా రమణబాబు, కొలిపాక అప్పారావు, గుర్రం శ్రీను, రవిచంద్రారెడ్డి, జెర్రిపోతుల సోమునాయుడు, బలిరెడ్డి సత్యనారాయణ, యలమంచిలి అప్పారావు, దానబాల అప్పలనాయుడు, మామిడి రాము, పోలిరెడ్డి, సాలాపు అచ్చిబాబు, లయన్స్‌క్లబ్, జాబిలీహిల్స్, ఇస్పాత్ నగర్, షిర్డీసాయి నగర్, శ్రీనివాస నగర్, అన్నపూర్ణా నగర్, వెలన్సీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్, బొర్రమాంబ పారాయణ సేవా సమితి, కెఎస్ఎన్ రెడ్డినగర్ అసోసియేషన్, బొర్రమాంబ ఉప్పర కాలనీ అసోసియేషన్, అగనంపూడి అభివృద్ధి కమిటీ, అగనంపూడి సెక్టార్-1లోని పినమడక, డొంకాడ, పూడివానిపాలెం, కొత్తూరు గ్రామ పెద్దలు, అగనంపూడి వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానం చేశారు.

శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



స్టీల్‌ప్లాంట్‌లో స్వచ్ఛత సర్వేక్షణ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ స్వచ్ఛత కార్యక్రమలో భాగంగా సెక్టార్-8 మహాత్మాగాంధీ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తార్ మహ్మద్ హనీఫ్, ఉప కమాండెంట్ నవీన్ కుమార్, స్టీల్‌ప్లాంట్ సీఐ వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో...

స్థానిక సెక్టార్-8 ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఉక్కునగరంలో స్వచ్ఛత కార్యక్రమంలో నిర్వహించారు. సెక్టార్-8, సెక్టార్-11 పాఠశాలల చుట్టుపక్కల ప్రాంతాల్లో శుభ్రం చేశారు. అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీర్ కుమార్ పాండేతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ కలయిక.. ఆనంద వీచిక



యారాడ పార్కులో కలుసుకున్న 1991-92 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

పెదగంట్యాడ: ఆహ్లాదకర యారాడ తీరం స్మృతుల పరిమళాన్ని అద్దుకుంది. 30 ఏళ్ల అనంతరం కలుసుకున్న మిత్ర బృందం ఆనందానికి ఆకాశమే హద్దయింది. సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు ఒకచోట చేరడంతో కోలాహలం నెలకొంది. 1991-92 విద్యా సంవత్సరంలో నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఉదయం యారాడ తీరంలో కలుసుకున్నారు. ఒకనొకరు చూసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో చేసిన అల్లర్లను గుర్తు చేసుకుని తలపుల్లో విహరించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రోజంతా ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఆటలు పోటీలు పెట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఒకరి ఆర్థిక పరిస్థితులను మరొకరు తెలుసుకున్నారు.

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ తోటి వారికి చేయూతనందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా వారంతా ఒక అసోసియేషన్ ఏర్పడ్డారు.. కష్టాల్లో ఉన్న వారి కన్నీళ్లు తుడిచేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అనంతరం మళ్లీ కలుద్దాం అంటూ భారమైన మనసులతో వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో భీమా, గొందేశి పెంటయ్యారెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, దొమ్మేటి అప్పారావు, దొమ్మేటి కనకారావు, ధర్మాల కనకరెడ్డి, పంతుల ప్రసాద్, కృష్ణవేణి, అరుణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న దామా సుబ్బారావు

కూర్మన్నపాలెం: విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన దామా సుబ్బారావు ఆదివారం ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిను విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శాలువా కప్పి, పూల మాలలు వేసి సత్కరించి అనంతరం వైవీ సుబ్బారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఇతర పార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాతయ్యపాలెంలో అన్నసమారాధన

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం బంగారమ్మ అమ్మవారి గుడి ప్రాంగణంలో శ్రీ బాల వినాయక పూజా కమిటీ నేతృత్వంలో భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన అన్నసమారాధనను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. 5 వేల మందికి పైగా భక్తులు అన్నసమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పూజా కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 77వ వార్డు పరిధిలోని పిట్టవానిపాలెంలో ఆదివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

5న చలో స్టీల్‌ప్లాంట్ బహిరంగ సభ

పెదగంట్యాడ: స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 5 నిర్వహించనున్న ఛలో స్టీల్‌ప్లాంట్ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం నాయకుడు రాంబాబు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి చలో స్టీల్‌ప్లాంట్ బహిరంగ సభ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడేళ్ల నుంచి స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డి.రమణ, రాజారావు, త్రినాథ, రామ్మూర్తి, రాము, లక్ష్మణరావు, చిన్నారావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న పరిశ్రమను చేజార్చుకోమని, నాటి వీరుల త్యాగ ఫలితాన్ని వృథాగా కాన్వీమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న దీక్షలు ఆదివారం నాటికి 962వ రోజుకు చేరుకున్నాయి. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు, సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికుల పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

యోగా మ్యాట్ల అందజేత

అగనంపూడి: వాసవి క్లబ్ జిల్లా అధికారి, అగనంపూడి వర్తక సంఘం అధ్యక్షుడు వుడా సత్యనారాయణ ఆర్థిక సాయంతో అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు యోగా మ్యాట్లు అందించారు. సత్యనారాయణ కుమారుడు అశ్వంత్ పాపారావు వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.15వేల విలువైన మ్యాట్లను అందించారు.

చేనేత నూలు, రసాయనాలపై జీఎస్టీ రద్దుకు వినతి



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న వీవర్స్ ఫెడరేషన్ నాయకులు

గాజువాక: చేనేత వృత్తికి సంబంధించిన నూలు, రంగు, రసాయనాలపై జీఎస్టీ రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కేంద్ర జౌళి, రైల్వే శాఖామంత్రి దర్శన జోర్దోస్‌ను కోరారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆమెను నగరంలో కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వృత్తిదారులకు పైచాన్ కార్డులను పంపిణీ చేయాలని, వృత్తి పరిరక్షణలో భాగంగా అవసరమైన నూతన విధానంలో క్లస్టర్లను ఏర్పాటు చేసి చేనేతలను ఆదుకోవాలని కోరారు. స్థానిక బ్రాండిక్స్ కంపెనీలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. కాగా, క్లస్టర్లను తక్షణమే అమలు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు వీవర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. వినతి పత్రం సమర్పించినవారిలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, నాయకులు నాలి అప్పారావు, తెడ్లపు సతీష్, రాజు, మాడెం సూరి అప్పారావు, నాగేశ్వరరావు, మాడెం అప్పలరాజు తదితరులున్నారు.

ఆస్పత్రికి వెళ్లి పెన్షన్ అందజేత



ఆస్పత్రిలో రమణకు పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ లక్ష్మీ ప్రసన్న

అక్కిరెడ్డిపాలెం: అవ్వాతాతలకు ఆదివారం తెల్లవారుజామునుంచే పెన్షన్లు అందజేశారు. జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంకు చెందిన వలంటీర్ ప్రసన్న లక్ష్మి గ్రామానికి చెందిన జాజుల వెంకట రమణ (65) నగరంలో ఇండస్ ఆస్పత్రిలో ఇన్ పెషెంట్‌గా చికిత్స పొందుతున్నాడు. వలంటీర్ ప్రసన్న లక్ష్మి ఆస్పత్రికి చేరుకొని రమణకు పెన్షన్ అందజేసింది.

పేద మహిళలకు చీరల పంపిణీ

గాజువాక: డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఆదివారం తన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆమె ఈ వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, పల్లా పెంటారావు, పిట్టా రెడ్డి, గొందేశి శ్రీనివాసరెడ్డి, బొద్దాడ అచ్చింనాయుడు, బుజ్జి, సుంకర ప్రభాకర్, జోసెఫ్, జయ, ఈశ్వరరావు, వెంకటేష్, అన్నపూర్ణ, లక్ష్మి, రజిని తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీతాలపై గుర్తింపు యూనియన్ నిర్లక్ష్యం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికుల జీతాల చెల్లింపుపై గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందని స్టీల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు ఆరోపించారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడూతూ ప్రతీ నెలాఖరున కార్మికులకు జీతాలు చెల్లించడం ఆనవాయితీ వస్తోందన్నారు. సెప్టెంబర్ నెలలో అమ్మకాలు, అడ్వాన్స్‌లు కలిపి రూ.2500 కోట్ల వ్యాపారం జరిగినా సకాలంలో జీతాలు చెల్లించకపోవడం యాజమాన్యం అలసత్వం కాగా దానిపై గుర్తింపు యూనియన్ స్పందించకపోవడం వారి ధోరణిని తెలియజేస్తోందన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు



అక్కిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలను శుభ్రం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గుడివాడ లతీష్ తదితరులు



ఆటోనగర్ పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, పారిశ్రామిక వేత్తలు



65వ వార్డులో పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు



కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో ఆవరణలో శ్రమదానంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు



గాజువాక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శ్రమదానం చేస్తున్న సౌత్ ఏసీపీ త్రినాథ్ తదితరులు



66వ వార్డులో శ్రమదానం చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్ తదితరులు

అక్కిరెడ్డిపాలెం: గాంధీ కన్న కలలను, ఆయన సంకల్పాన్ని నెరవేర్చే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను జీవీఎంసీ 68వ వార్డులో ఘనంగా నిర్వహించింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్‌లు పాల్గొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ (ఎంఒహెచ్‌యూఏ) పిలుపు మేరకు వార్డులో ఐదు సచివాలయాల పరిధిలో జీవీఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు స్వచ్ఛందంగా స్కూల్ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వరదాడ వెంకటరమణ, సంద్రాన సూకరాజు, నంబారు రాజు, నేలపాటి సత్యవతి, గొంతిన సత్యవతి, కోడా రాజారావు, శ్రీనివాసరావు, సయ్యద్ హుస్సేన్, గుడియా శ్రీనివాసరావు, చిట్టిబాబు, ఈటి సురేష్, గుడివాడ శ్రీనివాసరావు, వార్డు సచివాలయాల ఉద్యోగులు, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో ..

ఆటోనగర్‌లోని మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆదివారం ఎంఎస్ఎంఈ కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యాలయం పరిసరాలన్నీ అధికారులు, పారిశ్రామిక వేత్తలు శుభ్రం చేశారు.ఎంఎస్ఎంఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి.ప్రభాకర్ కుమార్ ఆధ్వర్యలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ఏడీ చంద్రమౌళి, మూర్తి, సురేష్, రేవతి, వినోద్, ఐలా కార్యదర్శి చీకటి సత్యనారాయణ, మాజీ ప్రతినిధులు వై.సాంబశివరావు, ఫ్యాప్సియా ప్రతినిధులు ప్రభాకర్, వాసీవా మాజీ ప్రతినిధులు కృష్ణ ప్రసాద్, రాజు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

69వ వార్డులో..

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి వార్డు సచివాలయాల కార్యదర్శులు, వార్డు వలంటీర్లు, జీవీఎంసీ ఉద్యోగులతో కలిసి వార్డు పరిధిలో పరిసరాలను శుభ్రం చేశారు.

గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛభారత్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆదివారం మండలంలో ఏక్ తారీఖ్ ఏక్ గంట కార్యక్రమం పేరుతో పలు చోట్ల స్వచ్ఛ భారత్ శ్రమదాన కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టారు. వార్డు కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు కలసి శ్రమదానం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. జీవీఎంసీ 77వ వార్డు పరిధిలో అప్పికొండ తీరంలో వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి జీవీఎంసీ అధికారులతో కలసి మహాత్ముని స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 76 వ వార్డులో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో వార్డు పరిధిలో గాంధీనగర్, హౌసింగ్‌బోర్డు కాలనీలో నాయకులతో కలసి శ్రమదానం చేశారు. 65వ వార్డులో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు ఆధ్వర్యంలో వార్డు పరిధిలో బాపూజీ కాలనీలోని శ్మశానవాటికలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. 75వ వార్డులో వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయ్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలో జీవీఎంసీ గ్రౌండ్ ని శుభ్రం చేశారు.

పలు ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమం

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెం పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 87వ వార్డు పరిధి అప్పికొండ రామాలయం పార్కులో వైఎస్సార్‌సీపీ వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలనీవాసులు శ్రమదానం శారు. కార్యక్రమంలో జెర్రిపోతుల ఈశ్వరరావు, కోమటి రమాదేవి, సారిపల్లి ప్రసన్న, బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, జీవీఎంసీ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, శ్రీను, మూర్తి పాల్గొన్నారు.

- జీవీఎంసీ 86వ వార్డు పరిధి వుడానగర్ ఫేస్-1 పార్కులో వుడానగర్ ఫేస్-1 రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శ్రమదానం చేశారు.
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో ఆవరణలోనూ, దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిధిలోని ప్రాంతాల్లో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, డిపో మేనేజర్ సుబ్బరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛత కోసం శ్రమదానం

గాజువాక: ఏక్ తారీఖ్, ఏక్ గంట కార్యక్రమానికి జనం నుంచి అనూహ్య స్పందన లభించింది. అన్ని ప్రాంతాల్లోను జనం స్వచ్ఛందంగా స్వచ్ఛత కోసం శ్రమదానం చేశారు. పరిసరాలను శుభ్రపరిచారు.

- 70వ వార్డు చిట్టినాయుడు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, చట్టివానిపాలెంలలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమాల్లో వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, జోనల్ ప్రజారోగ్య విభాగం సూపర్‌వైజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.
- గాజువాక బీజేపీ నాయకులు, గాజువాక పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకరరావు, సోంబాబు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.
- 66వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ శ్రమదానం చేశారు. పెదిరెడ్ల ఈశ్వరరావు, ఖాజా, ఎన్నేటి కనకారావు, ఎడ్ల రాజు, రమణారెడ్డి, దేముడుబాబు, శ్రీనివాసరెడ్డి, వరలక్ష్మి, కోరుకొండ పద్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.
- సుందరయ్య కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని కమ్యూనిటీ హాల్, దుర్గాలమ్మ దేవాలయంలలో శ్రమదానం చేశారు. 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, సంఘం నాయకులు ఎస్‌వీకే పరశురామ్, కె.త్రినాథరావు, కొయిలాడ గణేష్ పాల్గొన్నారు.
- 71వ వార్డు సుందరయ్యకాలనీలో శ్రీవాసవి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కుంచుమాంబ ఆలయంలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమాన్ని కార్పొరేటర్ రామారావు ప్రారంభించారు. ట్రస్టు ప్రతినిధులు గుడివాడ శ్రీరాములునాయుడు, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.
- 67వ వార్డులో డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి శ్రమదానం చేశారు. నాయకులు పల్లా పెంటారావు, అచ్చంనాయుడు, అన్నపూర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఏక్ తారీఖ్..

అగనంపూడి: దువ్వాడ వీఎస్ఈజెడ్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని దువ్వాడ వీఎస్ఈజెడ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషర్ ముప్పల శ్రీనివాసరావు, డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజీ కొరాతి నిర్వహించారు. పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. దువ్వాడ రైల్వేస్టేషన్ ఆవరణలో దువ్వాడ స్టేషన్ సిబ్బంది, ఆర్‌పీఎఫ్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. 79వ వార్డు అగనంపూడి వాకింగ్ ట్రాక్ వద్ద వాకర్స్‌క్లబ్ సారథ్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో చేపట్టారు. ఉక్కు సీజీఎం ఎస్.వి. స్వామి, కార్పొరేటర్ బి.గంగారామ్, జీఎం అశోక్, జీఎం (భద్రత) దువ్వాడ రామ్ ప్రసాద్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మదుగుల నరసింగరావు, బి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

- 85వ వార్డు ఫార్మాసిటీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.
- అగనంపూడి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం కృష్ణారావు, కమిటీ చైర్మన్ బంధం అప్పలరాజు, నాయకులు బలిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వీఎస్ఈజెడ్‌లో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న దువ్వాడ వీఎస్ఈజెడ్ జోనల్ డీసీ శ్రీనివాసరావు

వృద్ధులకు ప్రేమను పంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: వృద్ధుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి ప్రేమ, ఆప్యాయతలతో వ్యవహరించాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గాజువాక వరిష్ఠ పౌరుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమంలో సమాఖ్య చైర్మన్ టి.వి.నాగేశ్వరరావు, కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్, ప్రతినిధులు చిక్కా సత్యనారాయణ, బాలాజీ, కె.వి.ప్రసాద్, విశ్వనాథ్, కాళిదాస్, డాక్టర్ సుజాత, జి.ఆనంద్, ఎల్డర్ లైన్ ప్రతినిధులు శిరీష, అరుణ్, చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

80 ఏళ్లు దాటిన ఓటర్లకు సన్మానం

వృద్ధుల దినోత్సవం సందర్భంగా 80 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లను గాజువాక ఓటర్ల నమోదు విభాగం అధికారులు సత్కరించారు. ఈఆర్వో డి.లక్ష్మారెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.